నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
రంగారెడ్డి
మంగళవారం 7 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 7, 2023
RANGAREDDY
పేజీలు : 12
PAGES

ప్రత్యేక గ్రామ పంచాయతీలతో తండాలకు మహర్దశ

గిరిజనులను ఓటు బ్యాంక్‌గానే చూసిన బీజేపీ, కాంగ్రెస్‌లు

మంత్రి సబితారెడ్డిని మరోసారి గెలిపించుకోవాలి

గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సత్యవతి రాథోడ్


నినాదాలు చేస్తున్న మంత్రులు సత్యవతి రాథోడ్, సబితారెడ్డి

# గిరిజనుల గోస తీర్చిన ఘనత కేసీఆర్‌దే

మహేశ్వరం, నవంబర్ 6: గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని గిరిజన, శిశు, సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడలో గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు గిరిజనులను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చి గిరిజనులకు ఆత్మగౌరవాన్ని కల్పించడంతోపాటు పోడు భూముల పట్టాలను అందజేసి వారి గోస తీర్చారన్నారు. బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న సబితారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో స్వయం పాలనను అందించిన గొప్ప మనసున్న నేత సీఎం కేసీఆర్ అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గిరిజన తండాల్లో రోడ్లు, మంచి నీటి వసతులను కల్పించడంతోపాటు పంచాయతీలకు పక్కా భవనాలను నిర్మిస్తున్నామన్నారు. తనను మరోసారి గెలిపించి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఆమె కోరారు.



# సకల వసతులతో సర్కార్ విద్య

## చదువులో రాణిస్తున్న గురుకులాల విద్యార్థులు

జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున 'రెసిడెన్షియల్స్' ఏర్పాటు

కొత్తగా 59 గురుకులాలు అందుబాటులోకి తెచ్చిన తెలంగాణ సర్కార్

మొత్తం 80 స్కూళ్లలో 20,800 మంది విద్యార్థులకు అందుతున్న బోధన

సకల వసతులు.. కార్పొరేట్ స్థాయిలో విద్య..

క్రీడలు, యోగా, ధ్యానం.. ఇలా అన్నింట్లోనూ తర్ఫీదు

ఏడాదికి ఒక్కో విద్యార్థిపై రూ.1.30 లక్షలను ఖర్చు చేస్తున్న ప్రభుత్వం

ప్రభుత్వ సహకారంతో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడుతున్న గురుకులాల విద్యార్థులు

గురుకుల విద్యాలయాలు చదువుకు నిలయాలుగా వెలుగొందుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయి. ప్రతి నిరుపేద విద్యార్థికీ నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ప్రైవేటు, కార్పొరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వ విద్యలో అనేక సంస్కరణలను తీసుకొచ్చింది. పెద్ద ఎత్తున గురుకులాలను నెలకొల్పి పేద విద్యార్థులకు మేలు చేస్తున్నది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ముందు జిల్లాలో కేవలం 21 గురుకులాలు ఉండగా.. స్వరాష్ట్రంలో కొత్తగా 59 గురుకులాలు ఏర్పాటయ్యాయి. ఇందులోని విద్యార్థులకు సకల వసతులు కల్పించడంతోపాటు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నది. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 80 గురుకులాల్లో 20,800 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఒక్కో విద్యార్థిపై రూ.1.30 లక్షలను ప్రభుత్వం ఖర్చుచేస్తున్నది. ఇక్కడ విద్యాబోధనే కాకుండా క్రీడలు, యోగా, ధ్యానం వంటి వాటిల్లోనూ శిక్షణ ఇస్తున్నారు. దీంతో గురుకులాల విద్యార్థులు పోటీ పరీక్షల్లోనూ రాణించి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. పాఠశాల విద్యతోపాటు ఇంటర్, డిగ్రీ కళాశాలలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చి బడుగు, బలహీన వర్గాలకు ఉన్నత విద్యను చేరువ చేసింది. –రంగారెడ్డి, నవంబర్ 6(నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..


కరతాళ ధ్వనులతో మద్దతు తెలుపుతున్న జనం

# రెబల్ బెడద.. అసమ్మతి సెగ..

## కాంగ్రెస్, బీజేపీల్లో తారాస్థాయికి టికెట్ల లొల్లి

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ రెబల్‌గా దండెం రాంరెడ్డి నామినేషన్

షాద్‌నగర్ బీజేపీకి షాకిచ్చిన పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

టికెట్ దక్కకపోవడంతో మరోపార్టీలోకి జంప్..

బీజేపీ అభ్యర్థి ప్రచార రథం ఫ్లెక్సీని చింపిన కార్యకర్త

ఇబ్రహీంపట్నం /షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 6 : ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతున్నా.. ప్రతిపక్ష పార్టీల్లో టికెట్ల లొల్లి సద్దుమనగడం లేదు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ దండెం రాంరెడ్డి రెబల్ అభ్యర్థిగా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ టికెట్ కోసం చివరివరకు పోరాడిన దండెం రాంరెడ్డి ఒకానొక దశలో గాంధీ భవన్‌లో ఆందోళన కూడా చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో రెబల్‌గా బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. ఇక షాద్‌నగర్ బీజేపీలో అసమ్మతి సెగ రగులుతున్నది. బీజేపీ అభ్యర్థిగా అందె బాబయ్య పేరును అధిష్ఠానం ప్రకటించింది. దీంతో నిరాశ చెందిన ఆ పార్టీ సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి బీజేపీపై దుమ్మెత్తిపోస్తూ ఏఐఎఫ్‌బీ(ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ పార్టీ)లోకి చేరారు. కాగా, ఫరూఖ్‌నగర్ మండలంలోని కాశిరెడ్డిగూడలో సోమవారం బీజేపీ ప్రచారం నిర్వహిస్తుండగా.. ప్రచారం రథంపై 'తమ నాయకుడి(పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి)ఫొటో ఎందుకు వేశారంటూ' ఆగ్రహంతో ఓ కార్యకర్త ఫ్లెక్సీని చించి నిరసన తెలిపాడు.


బీజేపీ ప్రచార రథం ఫ్లెక్సీని చింపుతున్న కార్యకర్త



# 'అప్పా-మన్నెగూడ'కు ఎన్జీటీ గ్రీన్ సిగ్నల్

అభ్యంతరాలను తోసిపుచ్చిన హరిత ట్రిబ్యునల్

హైవేరోడ్ నిర్మాణానికి ఎంతగానో కృషి చేసిన చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి కృతజ్ఞతల వెల్లువ

6